# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

బుధవారం 19 జూన్ 2024 | పేజీలు : 8


## కొత్త కలెక్టర్‌ను కలిసిన రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు



తాండూరు, మేజర్‌న్యూస్ (జూన్ 18) : వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రతిక్ జైన్‌ను మంగళవారం నాడు జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్‌కు చెందిన పలువురు ఉద్యోగస్తులు మర్యాద పూర్వకంగా కలెక్టర్‌ను కలిసి అసోసియేషన్‌కు చెందిన డైరీని అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, అసోసియేషన్ ప్రతినిధులు:మనోహర్ చక్రవర్తి, అమరెందర్ కృష్ణ, జి.విజయేందర్, దీపక్, రమేష్, విరేశ్ బాబు తోపాటు రెవిన్యూ యూనియన్ మెంబెర్స్ విజయ్ కుమార్, పురుషోత్తం, మురళీధర్, సురేష్, విజయ్, శ్రీలత, రాజేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, మోహన్, బాల రాజు, నరేందర్, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

## కళ్ళు బైర్లు కమ్మే...

# గండిపేట రహస్యం.!

- అక్రమ కబ్జాలలో అందమైన భవణ నిర్మాణాలు
- చెరువు శిఖం భూమి కబ్జా అవుతుంటే...
- శిఖండి పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ అధికారులు.?
- చిలుకూరు బాలాజీ సాక్షిగా గండిపేట చెరువుకు గండి కొడుతున్న బాడా బాబులు
- ఆమ్యామ్యాలకు అర్రులు చాస్తూ... సహకరిస్తున్న అధికారులు
- గండిపేట ఒడ్డున వెస్ట్ సైడ్ వెంచర్ లీలలు
- అటువైపు కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు
- 111 జీరో ఈకబ్జాదారులకు వర్తించదా.?
- ఆరా తీసే ప్రయత్నం చేస్తున్న విలేకరులకు బెదిరింపులు
- పత్రికల్లో వార్తలొస్తే అంతు చూస్తామంటూ హెచ్చరికలు
- ఈ అక్రమాలన్నీ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉన్నతాధికారులవేనంట
- చెరువును చెరబడుతున్నారు మొర్రో.. అంటూ...
- స్థానికులు మొత్తుకుంటున్నా స్పందించని స్థానిక అధికారులు
- వీటిని ప్రోత్సహిస్తున్న వారిపై డీపీవోకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం



*హిమాయత్‌నగర్ రెవెన్యూ పరిధిలో చెరువును ఆనుకొని (ఎఫ్‌టీఎల్) ఉన్న శిఖం భూమిలో అక్రమంగా నిర్మితమవుతున్న బహుల అంతస్తుల భవనాలు*

మొయినాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 14) : ఇప్పుడు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గా పిలవబడుతున్న ఐటీ హబ్, గచ్చిబౌలికి ఆమడ దూరం (అంటే... గండిపేట చెరువుకు అవతలి వైపు)లో ఉన్న ప్రఖ్యాతిగాంచిన ఉస్మాన్ సాగర్ చెరువు ఉంది. దానిపేరే గండిపేట చెరువు. ఇది హైదరాబాద్ ప్రజల మనసు దోచుకునే ఓ అపురూప దృశ్యం. ఈ గండిపేట చెరువు పూర్తిగా మొయినాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల భూభాగంలో విస్తరించి ఉంటుంది. దీని ఔనత్యాన్ని గుర్తించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1996లో హైదరాబాదు ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాడుకుంది. అంతేకాదు... ఈ చెరువును ఎప్పటికైనా మంచినీళ్ల చెరువుగానే చూడాలని గండిపేట్, (ఉస్మాన్ సాగర్) హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణకు అప్పటి ప్రభుత్వం 111 జీవో తీసుకొచ్చింది. ఈ జీవో మొయినాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ల, శంషాబాద్ మండలాల్లో విస్తరించి ఉన్న గండిపేట చెరువు పరివాహక ప్రాంతాలైన 84 గ్రామాలకు వర్తింపజేసింది. నిబంధనల ప్రకారం మంచినీళ్ల చెరువు కలుషితం కాకుండా ఈరెండు చెరువుల చుట్టూ ఉన్న 84 గ్రామాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టొద్దని వ్యవసాయం చేసే రైతులు సైతం రసాయనిక ఎరువులు వాడొద్దని నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ప్రభుత్వంలో పని చేస్తున్న ఎమ్మెల్యేలకు అధికారులకు వరంలా మారింది. ముఖ్యంగా గండిపేట్ చెరువు హిమాయత్‌నగర్, చిలుకూరు బాలాజీ టెంపుల్, చిలుకూరు గ్రామం, అప్పాజీగూడ, చందానగర్, మోత్కుపల్లి గ్రామాల శివారుకు పూర్తిగా అనుకొని ఉంటుంది. వర్షాకాలంలో చెరువు నిండినప్పుడు ఈ గ్రామాలకు చెరువు నీళ్ళు ఆనుకొని ఉంటాయి. అయితే ఇప్పుడు చిల్కూర్ అప్పోజిగూడ గ్రామ రెవెన్యూలో వెస్ట్ సైడ్ పేరుతో వెంచర్ రూపుదిద్దుకున్న ప్రైవేట్ సంస్థ పూర్తిగా గండిపేట్ శిఖం భూమికి ఆనుకొని ఉంటుంది. హైదరాబాదుకు చెందిన కొందరు బడాబాబులు వెస్ట్ సైట్ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి విలాసవంతమైన బహుళ అంతస్తు భవనాలను నిర్మించి శిఖంతో పాటు చెరువుకు ఆనుకొని ఉన్న ఎఫ్‌టీఎల్ లోపల సైతం కబ్జా చేసి వనాలు నిర్మిస్తున్నారు. శిఖం భూములను కబ్జా చేసి గండిపేట చెరువుకు పూర్తిగా ఆనుకొని ఉన్న రెవెన్యూ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయంలో చిలుకూరు, అప్పాజిగూడ గ్రామాల కార్యదర్శులు, మండల ఎంపీఓ కుమ్మక్కై ఎవరి వాటా వారు తీసుకొని అక్రమ నిర్మాణాలను, శిఖం భూమి అక్రమ

మిగతా 2లో

## వికారాబాద్‌లో నిర్వహించే మెగా జాబ్‌మేళాను

# నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

- ఈ నెల 23న వికారాబాద్‌లోని గౌలికార్ పంక్షన్‌హాల్‌లో జాబ్‌మేళా
- జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన స్పీకర్ ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 18) : ఈ నెల 23వ తేదిన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికార్ పంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీజీ స్టెప్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళా నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాలో జిల్లాలోని నిరుద్యోగులు పాల్గొని జాబ్‌లు పొందాలని కోరారు. అనంతరం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కే.హనుమంత రావు మాట్లాడుతూ....ఈ జాబ్‌మేళా వికారాబాద్‌లోని గౌలికార్ పంక్షన్‌హాల్‌లో ఈ నెల 23వ తేదిన ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడుతుం దన్నారు. ఈ జాబ్‌మేళాలో సుమారు 60కు పైగా కంపె నీల వారు పాల్గొంటారని, 5వేల నుంచి 8వేల పైగా వివి ధ క్యాటగిరిలలో ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు.

## చెరువులో అక్రమ కట్టడాలు వాస్తవమే – ఇరిగేషన్ డిఇ ఉషారాణి

ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 18) : ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రానికి 70 శాతం భూగర్భ జలాలు అందించే చెరువు ఆక్రమణలకు గురైంది నిజమేనని ఇరిగేషన్ అధికారి డిఇ ఉషారాణి తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బొంతపల్లి కుంట కబ్జాకు గురైందని చాలా రోజులుగా ప్రజల ఆరోపణలు ఉన్నాయి. ఇరిగేషన్ అధికారులు మంగళవారం రోజున ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని బొంతపల్లి కుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఈ ఉషారాణి మాట్లాడుతూ 2020లో మాకు ఈ చెరువుపై పిర్యాదు వచ్చిందని ఈ యొక్క చెరువు కుంట 20 ఎకరాలలో ఉంటుందని అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడ, గెట్ ను మరో రెండు రోజుల్లో తొలగించి బఫర్ జోన్ లో నిర్మించిన గృహా నిర్మాణం యజమానిపై క్రిమినల్ కేసులు పెడుతామని ఆమె తెలిపారు. 20ఎకరాలలో ఉన్న ఈ చెరువు ను ఎవరి ఇష్టానుసారంగా వాళ్లు ఈ బొంతపల్లి కుంట చెరువును, కాలువలను ఆక్రమించుకొని చదును చేసి గృహ నిర్మణలు చేస్తున్నారు. అధికారులు మాత్రం నామ మంత్రంగా సర్వే చేసి చేతులు దులుపుకున్నారు. అడిగే వారు, అడ్డుకునేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా కుంటలను ఆక్రమిస్తున్నారు. చెరువులు, కుంటల పక్కన ఉన్న రైతులు తమ భూములను ఆనుకుని ఉన్న గొలుసుకట్టు చెరువులు, కుంటలను వారి భూముల్లో కలుపుకుని సాగు చేస్తున్నారు. దీనివల్ల కుంటల, చెరువుల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది. దీనివల్ల వర్షాకాలంలో చెరువులు, కుంటలలో నీళ్లు నిలువని పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. కుంటలు, చెరువులలో నీళ్లు ఉన్నప్పుడు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయి. కానీ కుంటలు, చెరువులు ఆక్రమణకు గురై చదును చేసి సాగు చేయడంతో విస్తీర్ణం తగ్గి నీరు నిల్వ సామార్థ్యం తగ్గుతుంది. దీంతో భూగర్భ జలాలు అడుగంటే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణకు గురవుతున్న గొలుసు కట్టు చెరువులు, కుంటలను కాపాడాలని రైతులు స్థానిక ప్రజలు కోరుతున్నారు. వెంటనే చెరువు భూములకు హద్దులను నిర్ణయించి ఆక్రమణకు గురికాకుండా చేయాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సీఐటియు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 18) : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీటియు మండల కన్వీనర్ బుట్టిబాల్‌రాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో ధర్నా నిర్వహించి ఎంఈవో మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులకు గత ప్రభుత్వ బిల్లులు బకాయిలు ఉన్నాయని వాటి చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న మధ్యహ్న భోజనకార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు.పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీను, కార్యదర్శి ప్రభావతి,అండాలు, అశ్విని, లక్ష్మమ్మ, భారతమ్మ, భాగ్యమ్మ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఇంచార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి



కేశంపేట్, మేజర్ న్యూస్ (జూన్ 18): మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలలో వివిధ కారణాల చేత లబ్ధి పొందని వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెంబర్ (బిల్ రసీదు), గ్యాస్ కనెక్షన్ సెంటర్, ఎల్పిజి కస్టమర్ నెంబర్, మొబైల్ నెంబర్లతో సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి పథకాలను లబ్దిదారులకు అందేలా చూస్తామన్నారు.

## ఐళ్ల రవీందర్ గౌడ్‌కు శ్రీ మహనంది అవార్డు



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 18) : మండలంలోని జైత్వారం గ్రామానికి చెందిన ఐళ్ల రవీందర్ గౌడ్ వివిధ సేవాకార్యక్రమాలను నిర్వహించినందుకుగాను శ్రీ మహనంది అవార్డు అందుకున్నారు. తెలంగాణ మ్యారెజీ బ్యూరో మీడియేటర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన రవీంద్రభారతీలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, సినీనటులు సుమన్ గౌడ్, ఎంఎల్‌సీ ఎల్.రమణ, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్‌ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్ళు బైర్లు కమ్మే... గండిపేట రహస్యం.!



చిల్కూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 457లో గల శిఖం భూమిలో రోడ్డు వేసిన దృశ్యం

మొదటిపేజీ తరువాయి... కబ్జాలను ప్రోత్సహిస్తూ న్నారని స్థానికులు బాహటంగానే ఆరోపిస్తున్నారు. ఈ తతంగంపై ఎన్నిసార్లు అధికారులకు తెలియ జేసిన వారు శిఖండి పాత్ర పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మొయినాబాద్ లో పనిచేసిన ఎంపీఓ ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన వెంటనే వాలిపోయి నేలమట్టం చేసేవారు. కానీ ప్రస్తుత అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంతో పాటు... డబ్బులకు కక్కుర్తిపడి ఆక్రమణదారుల కొమ్ముకాస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సదురు అధికారి తీరుపై నేరుగా డీఎల్‌పీవో, డీపీవోలకు ఫిర్యాదు చేసిన ఉపయోగం లేకుండాపోతుండడంపై ఉన్నతాధికారుల తీరుపై కూడా అనుమానం వస్తుందని



స్థానికులు అంటున్నారు. గ్రామాల్లో చిన్న పాటి ఇల్లు నిర్మించుకోవాలంటే సవాలక్ష ఇబ్బందులు పెడుతూ గ్రామ కార్యదర్శులు ప్రజలు ముప్పు తిప్పలు పెడుతున్నారు. కానీ హైదరా బాదుకు చెందిన బడాబాబులు పూర్తిగా గండిపేట చెరువుకు ఆనుకొని విలాసవంత మైన బహులంతస్తు భవనాలు నిర్మించి విక్రయిస్తుంటే... చూస్తూ... ఎందుకు ఊరుకుంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**చేతులెత్తేస్తున్న ఇరిగేషన్ అధికారులు**

ఓ చిన్న కాలువకు రాళ్ళు అడ్డుపడితే అరగంటలో వాలిపోయే ఇరిగేషన్ అధికారులు ఏకంగా గండిపేట చెరువు శిఖం భూమిలోనే నిర్మాణాలు జరుగుతుంటే ఏమయ్యారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. చెరువు భూములు కబ్జా అయితుంటే ఇరిగేషన్ అధికారులు గానీ, ప్రభుత్వ ఉన్నతాధికారులు గానీ అటువైపు కన్నెత్తి చూడక పోవడమేంటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విలేకరులకు హెచ్చరికలు**

గండిపేట చెరువు శిఖం భూమిలో వెలుస్తున్న అక్రమ వెంచర్లు, అక్రమ భూ కబ్జాల విషయాన్ని బహిరంగం చేసే ప్రయత్నం చేస్తున్న విలేకరులపై అక్రమ వెంచర్ల యజమానులు, బహుళ అంతస్తులు నిర్మిస్తున్న బడాబాబులు బెదిరింపులకు దిగుతున్నారు. సంబంధిత శాఖల అధికారులకు లేని పట్టింపు మీకెందుకని బెదిరిస్తున్నారు. అయినా సరే ఈ విషయాన్ని పేపర్లలో ప్రచురిస్తే... మీ అంతు చూస్తామని హెచ్చరిస్తున్నారు.

> చిలుకూరు రెవెన్యూ పరిధిలోని 457 సర్వే నంబరు శిఖం భూమిలో నుంచి హైదరాబాద్ కు చెందిన వ్యక్తులు అక్రమంగా రోడ్డు వేస్తున్నారనే విషయం మాకు తెలియదు. ఆ దారి గతంలోనే వేసి ఉందని సదరు వ్యక్తులు చెప్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము ఏమీ చేయలేము.
>
> – లక్ష్మీ
> నీటి పారుదల శాఖ
> ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మొయినాబాద్.



> మండల పరిధిలోని చిలుకూరు రెవెన్యూ లో గల 457 సర్వే నంబర్‌లో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి శిఖం భూమిని కబ్జా చేసి తన ఫామ్ హౌస్ కు దారి వేశాడనే విషయం మా దృష్టికి వచ్చింది. కబ్జా చేసిన విషయమై క్షుణంగా పరి శీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూములను ఎవరన్నా కబ్జానా ఉపేక్షించేది లేదు.
>
> – గౌతమ్ కుమార్
> తహశీల్దార్, మొయినాబాద్.

# జాతీయ నులిపురుగు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### – మాడ్గుల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ మోహన్



నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ గురించి అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మోహన్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 18) : చిన్నారుల్లో రక్తహీనత తగ్గి మెరుగైన శారీరక అభివృద్ధి జరిగేందుకు 1నుండి 19యేండ్లలోపు వయసున్న పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ సూచించారు. ఈనెల 20న జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానికంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉచితంగా నులిపురుగు నివారణ మాత్రలు వేయించేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవచూపాలని ఆయన కోరారు. ఈమేరకు ఈనెల 20న జాతీయ నులిపురుగు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మోహన్ మాట్లాడుతూ 1నుండి 2యేండ్లలోపు చిన్నారులకు సగం నులిపురుగు నివారణ మాత్ర, అదే విధంగా 2నుండి 19యేండ్లలోపు చిన్నారులకు ఒక మాత్రను పంపిణీ చేయాలని సూచించారు. ఈనెల 20న మాత్రలు వేయలేని పిల్లలకు 27న నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేయాలని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ దయాకర్, పిహెచ్ఎన్ అలివేలుమంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ మనోహర్‌రెడ్డి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జహంగీర్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



మృతుడి కుటుంబీకులను పరామర్శిస్తున్న కల్లు తిరుపతిరెడ్డి, దండు శేఖర్‌గౌడ్‌లు

- కాంగ్రెస్ ఆర్కపల్లి గ్రామకమిటీ రూ.12వేలు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి కుటుంబీకులు రూ.19వేల ఆర్థికసహాయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 18) : మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న గ్రామ తాజామాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండు శేఖర్‌గౌడ్ తదితరులు మంగళవారం జహంగీర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి ఆర్కపల్లి కాంగ్రెస్ గ్రామకమిటి ఆధ్వర్యంలో సమకూర్చిన 12వేల రూపాయలతో పాటు యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో 19వేల రూపాయలు మొత్తంగా 31వేల రూపాయలను మృతుడి కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ మృతి బాధాకరమని, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. జహంగీర్ మృతిపట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డిలు సంతాపం వ్యక్తం చేసినట్లు వివరించారు. మృతుడి కుటుంబానిక ఆర్థిక సహాయం అందజేసినవారిలో కల్లు తిరుపతిరెడ్డి, దండు శేఖర్‌గౌడ్‌లతో పాటు స్థానిక నాయకులు బురాన్, జహంగీర్, బిక్కన్, షకీల్, జహీర్, జానీ తదితరులున్నారు.

# డబిల్ పూర్‌లో సీతారాముల విగ్రహాల ధ్వంసం

● తీవ్ర ఆవేదనలో గ్రామస్తులు ● ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు గైకొన్న పోలీసులు ● సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన పోలీస్ ఉన్నతాధికారులు


గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సీతారాముల విగ్రహాలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 18) :మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు సీతారాముల విగ్రహాలను ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు. దీంతో డబిల్ పూర్ గ్రామంలో ఒక్కసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు విగ్రహాల ధ్వంసానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పత్రికముఖంగా వేడుకున్నారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ వెంటనే సంఘటన స్థలానికి విచ్చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా


డబిల్ పూర్ గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న మేడ్చల్ పోలీసులు

పర్యవేక్షిస్తూ అదనపు బలగాలను మోహరించారు. ఇట్టి విషయాన్ని ఉన్నత పోలీసు అధికారులకు చెరవేయడంతో పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి విచ్చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు. విగ్రహాల ధ్వంసం రాజకీయంగా పలు ఇబ్బందులు ఎదుర్కుంటాయన్న పరిస్థితులను గమనించిన పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన ఉన్నతాధికారుల్లో అడిషనల్ డీసీపీ నర్సింహా రెడ్డి, ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ శోభన్ కుమార్, ఏసీపీ బి.శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు.

**నిందితులను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం :**
**సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ**

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో సీతారాముల విగ్రహాలు ధ్వంసం అయిన నేపథ్యంలో నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశాం. నిందితులను త్వరలోనే పట్టుకుంటాం.

## హిందూ దేవుళ్ళపై దాడులు విగ్రహాల ధ్వంసాలు హేయనీయం

### :బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేందర్ రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 18) :తెలంగాణ రాష్ట్రంలో వందల ఏళ్ల క్రితమే హిందూ సాంప్రదాయాలు, విశ్వాసాలు, దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొని సగర్వంగా నిలిచిన మతం పట్ల విశ్వాసాల పట్ల ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే దోరణిలో ఆలయాలు విగ్రహాల ధ్వంసం అనేది హిందూ మత సహనాన్ని పరీక్షిస్తూ చేసే కవ్వింపు చర్యలకు తప్పక గుణపాఠం చెప్పే పరిస్థితి వస్తుందని బీజేపీ మేడ్చల్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన హిందూ దేవాలయాలపై ఈ విధమైన దాడులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టరిత్యా కఠినంగా శిక్షించాలని కోరారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 18)ః శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామిర్‌పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూముకుంట మున్సిపల్ కి చెందిన నరేందర్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# ప్రత్యేక నిధులతో దమ్మాయిగూడలో అభివృద్ధి పనులు

### పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్



కీసర,మేజర్ న్యూస్:దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ శంకుస్థాపన చేశారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలకు ఎమ్మెల్సీ వాణి దేవి, మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, దమ్మాయిగూడ మున్సిపల్ నిధులు కేటాయింపు వివరాలపై చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చైర్మన్, పాలకవర్గం చేశారు. ఎమ్మెల్సీ వాణి దేవి నిధులతో సిసి రోడ్డు వేయుటకు యాభై లక్షలు, శ్రీధర్ బాబు మినిస్టర్ రి ఫండ్ 45 లక్షలు సిసి రోడ్డు వేయుటకు మరియు ఓపెన్ జిమ్, టాయిలెట్స్, మున్సిపల్ సాధారణ నిధుల నుండి వివిధ కాలనిలలో ఓపెన్ నాలాల హిటాచి తో శుభ్రం చేయుటకు పది లక్షలు ,హెచ్ఎఈఎ సంస్థ నుండి (చైన్ సా) మెషిన్, గడ్డి మందు దోమల మందు మరియు ఇతరములు ) పారిశుద్ధ సామాగ్రి కొనుగోలు చేయుటకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 5,29,000/-, కేటాయించడంతో పాటు మున్సిపల్ పరిధి లోని 1-18 వార్డులలో భూగర్భ మురికి కాలువ రిపేర్ల కొరకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి పది లక్షలు , మున్సిపల్ పరిధి లోని 1-18 వార్డులలో మంచి నీటి సరఫరా పైప్ లైన్ రిపేరు మున్సిపల్ సాధారణ నిధుల నుండి పది లక్షలు,



మున్సిపల్ పరిధి లోని 1-18 వార్డులలో మంచి నీటి సరఫరా మోటార్ల రిపేరు కొరకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి పది లక్షలు, జెట్టింగ్ మిషన్ రిపేరు నిమిత్తం మున్సిపల్ సాధారణ నుండి ఐదు లక్షలు ,ఎలెక్ట్రికల్ రెగ్యులర్ మేంటనేన్స్ కొరకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి ఐదు లక్షలు, స్మశాన వాటిక అభివృద్ధి కొరకు 60 లక్షలు దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి లోని GIS AND QR CODE Govt Asset Register రిజిస్టర్ తయారు చేయుటకు లాగిన్ గ్లోబల్ వార్ ఏజెన్సీగా నియమించుకొని మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులు మున్సిపల్ కార్యాలయ భవనములు, పార్కు స్థలంలు మరియు ఇతర మున్సిపల్ కార్యాల ఆస్తులు వివరములను తెలియజేయుటకు సాధారసాధారణ నిధుల నుండి రూ. 14,70,000,/-,నగర్ వాటిక స్కీం కింద దమ్మాయిగూడ డిఆర్సిసి వద్ద వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయుటకు మరియు మొక్కలు పెంచుట నిమిత్తము రూ . తొమ్మిది లక్షల పదహారు వేలు/- లతో పలు అభివృద్ధి పనులు చేయుటకు పలు తీర్మానాలు చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజ మల్లయ్య, డిఈఈ చిరంజీవులు, టిపివో శ్రీధర్ ప్రసాద్, మేనేజర్ ఎ.వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత,కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్, కొత్తసురేఖ, వరగంటి వెంకటేష్, మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, ముప్ప శ్రీలత,గురువెల్లి వెంకటరమణ,పాండాల అనురాధ,వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహరెడ్డి, రామారం శ్రీహరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు,వడియాల రజిని,వహిదా బేగం,కందాడి చెన్నారెడ్డి ,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు బాబు చందుకు సన్మానం


ప్రధానోపాధ్యాయులకు సన్మానిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 18)ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయినాపూర్ నూతనంగా వచ్చిన ఎ.బాబు చందు ప్రధానోపాధ్యాయుడునికి దోమ మండల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరా మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కొన్ని సంవత్సరాల నుంచి అయినాపూర్ లో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లేకపోవడం బాధాకరం అదేవిధంగా సబ్జెక్టు హిందీ ఉపాధ్యాయులు కూడా లేకపోవడం విద్యార్థులకు చాలా కొరత ఏర్పడింది హిందీ ఉపాధ్యాయుడు కూడా తీసుకురావడం ప్రయత్నం చేస్తామని మాట్లాడారు. ఈసారి మండల్‌లో మొదటి స్థానంగా నిలుస్తుందని ప్రధాన ఉపాధ్యాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల వెంకటేష్,వెంకట్ రాములు,రమేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ పాఠశాలలో బుక్స్ పంపిణీ


బుక్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 18)ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్‌లో విద్యార్థులందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ నోట్ బుక్స్‌ను విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్, స్కాలర్షిప్, మధ్యాహ్న భోజనంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సదుపాయం,టాయిలెట్స్, ఎలక్ట్రికల్ వర్క్స్ మేజర్ మైనర్ రిపెట్స్‌లు పూర్తి చేశారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలి ప్రైవేటు పాఠశాలలో లక్షల పిజులు కట్టే బదులు ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితంగా ఇస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిగి బ్రాంచ్ ద్వారా భీమా చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 18)ః ప్రతి వ్యక్తి జీవిత భీమా పాలసీ చేసుకుంటే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ కొండంత అండాగా నిలుస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, హైదరాబాద్ జోన్ ఆఉఓ శ్రీ నరేందర్ అన్నారు. దోమమండలంలోని ఉదాన్ రావు పల్లి గ్రామానికి చెందిన జంగం పాపయ్య ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. ఇతనికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిగి బ్రాంచ్‌లో ఇన్సూరెన్స్ పాలసీ ఉండడంతో నామిని అయిన జంగం భాగ్యమ్మకు రూ. 3,00,000 బీమా చెక్కును డిజిఎం నరేందర్ అందజేశారు. ఈ పాలసీని ప్రీమియం 30,000 రూపాయలతో తీసుకోవడము జరిగిందన్నారు. పాలసీ తీసుకున్న రెండు సంవత్సరాల లోపు ఈ మరణం జరిగిందని తెలిపారు. ఇందులో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిజిఎం నరేందర్, ఆర్ఎంశ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ సురేష్, జంగయ్య, నారాయణ, ఏజెంట్ బాలమణి, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

# నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలి

## ఎన్ఎస్‌యుఐ స్టూడెంట్ మార్చ్



స్టూడెంట్ మార్చ్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాలు

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 18) : నీట్ పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు స్టూడెంట్ మార్చ్ నిర్వహించారు. మంగళవారం నీట్ పరీక్ష రద్దుచేయాలనే డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఎఫ్ఐ, పీవైసీ, డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ విద్యార్థు సంఘాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యార్థి నాయకులు పాల్గొని మాట్లాడుతూ... సుప్రీంకోర్టు జడ్జీ విచారణ జరిపించి బాధ్యులను శించాలన్నారు. పేపర్ లీకేజీ ప్రధాని నరేంద్రమోడి బాధ్యత వహించి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్టీఏను రద్దు చేసి నీట్ పరిక్ష రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఏలేటి ప్రభాకర్, నవీన్ ముదిరాజ్, మహేష్, రవి, అభినవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెకు ప్రభుత్వ పాఠశాల : ఎంఈవో మనోహర్



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 18) : తెలంగాణ ప్రభుత్వ ప్రతి పల్లెలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాలనేదే ప్రధాన లక్ష్యమని ఎంఈవో టి.మనోహర్ అన్నారు. మంగళవారం మండలంలోని సార్లరావులపల్లి గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మారుమూల గ్రామలో పాఠశాల ఉండాలని 2010 సంవత్సరంలో మూతబడిన పాఠశాలలను ఆనాటి జిల్లా విద్యాకారి ఆదేశాల మేరకు సార్లరావులపల్లి పాఠశాలకు ఒక ఉపాధ్యాయుని డిప్యూటేషన్‌పై కేటాయించి పాఠశాల ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆకులమైలారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.అరుణకుమారి, ముచ్చర్ల ఎంపీటీసీ బక్క మల్లేష్, కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, జాంగీర్, సీఆర్‌పీ వెంకటేష్, అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల అలసత్వం చూపే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు

- మాడ్గుల మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఇఓ సర్ధార్‌నాయక్
- ఆశిరెడ్డిపల్లి, అంతంపేట పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచన




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 18) : మాడ్గుల మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్ధార్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆర్కపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చేరుకొని ప్రార్ధనలో పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీలతో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను ఎంఇఓ పంపిణీ చేశారు. అక్కడినుండి మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలకు చేరుకోగా అక్కడ పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు సెలవుపై ఉండగా మరొకరు మాత్రమే పాఠశాలలో ఉన్నప్పటికి విద్యార్థుల సంఖ్య చాల తక్కువగా



ఎంఇఓ సర్ధార్‌నాయక్ మాట్లాడుతూ విధుల పట్ల అలసత్వం చూపే ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారంతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ముగుస్తున్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేలా స్థానికంగా గ్రామాలు, తాండాలలో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కల్పించి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సదుపాయాలు , సమకూరే విద్య గురించి వివరించాలని కోరారు. ఆయా పాఠశాలలను సందర్శించిన సమయంలో ఎంఇఓ సర్ధార్‌నాయక్ వెంట ఎంఐసి నాగిళ్ల లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

# నులి పురుగుల రహిత సమాజం కోసం కృషి చేయాలి

- ఈనెల 20 నుంచి 27వరకు నులిపురుగుల కార్యక్రమం
- డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.దామోదర్



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.దామోదర్

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 18) : నులి పురుగుల రహిత సమాజం, ఆరోగ్యాకరమైన సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.దామోదర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంపై మంగళవారం చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాలలో డివిజన్‌లో ఆరోగ్య సిబ్బందికి, అంగన్‌వాడీ సిబ్బందికి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, గురుకులాలు, ఇంటర్మీడియట్ కళాశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాల్స్‌కు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....12నెలల నుంచి 19ఏళ్ల వయస్సు పిల్లలందరికి అల్బేండజోల్ మాత్రలు విధిగా వేయించాలని సూచించారు. నులిపురుగుల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈనెల 20 నుంచి 27వరకు నులిపురుగుల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నులిపురుగుల మాత్రలపై అపోహాలు పడొద్దని, పిల్లల తల్లిదండ్రులను ఒప్పించి మాత్రలు వేయించాలని సూచించారు. కాలుష్యతమైన ఆహారం, కాలుష్యతమైన గాలి, అపరిశుభ్రమైన చేతుల ద్వారా నులిపురుగులు శారీరంలోకి చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని, శారీరక, మానసిక ఎదుగుదల తగ్గి విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు. ఆటల్లో, చదువుల్లో చురుకుదనం తగ్గిపోతుందన్నారు. నులిపురుగుల మాత్రలపై అపోహాలు వీడి పిల్లలందరికి మాత్రలు వేయించాలన్నారు. ఈకార్యక్రమంలో పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల మెడిసిన్ విభాగాధిపతి డా.రాజేశ్వర్‌రావు, ఆసుపత్రి సూపరిండెంట్ రామకృష్ణరెడ్డి, చేవెళ్ల ఆసుపత్రి ఇంచార్జీ సూపరిండెంట్ సోమశేఖర్, వైద్యులు లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫార్మా సిటి మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన కోదండరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 18) : గత ప్రభుత్వంలో మంజూరి చేసిన పార్మాసీటీ మెడికల్ కళాశాల స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే, ధరణి చైర్మన్, కోదండరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిలు పరిశీలించారు. మంగళవారం మండల పరిధిలోని మీర్కాన్‌పేట్ రెవెన్యూ పరిధిలోని మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,తాహసీల్దార్ కె.గోపాల్, నాయకులు రాణ ప్రతాప్‌రెడ్డి, డిల్లి శ్రీధర్, సాయిలు, సరికొండ పాండు, న ర్సింహ చారీ, ఆనేగౌని పాండు గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సరికొండ జగన్, నర్సింహ, గౌరిగె రాజు, యదయ్య, సురేందర్, రూప్లానాయక్, నర్సింహ, యాదయ్య, సంతోష్, శ్రీను నాయక్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇళ్ల యజమానులు అద్దె ఇచ్చే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి : బీజేఎంసీ కాంగ్రెస్ నాయకులు మేడ సుధాకర్



కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ సుధాకర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 18) : ఇళ్ల యజమానులు తమ ఇళ్లను అద్దెకు ఇచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ సుధాకర్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో ఇళ్లు అద్దెకు కావాలంటూ కొందరు మాయ మాటలు చెప్పి ఇంటి యజమానులపై దాడులు చేసి దొంగతనాలు చేస్తున్నారని అన్నారు.

ఇటివలే ఓ వృద్ధ దంపతులపై దాడి చేసి బంగారం నగదును దోచుకువెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి రోజు ఏదో ఒక చోట ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయన్నారు.

ఇంటి యజమానులు తమ ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. అనుమానం వస్తే వెంటనే 100 ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# బొడ్రాయి పండుగ ఏర్పాట్లపై సమిక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 18) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయాల వద్ద బొడ్రాయి (నాభి శిలా) పండుగ మూడవ వార్షికోత్సవం ఏర్పాట్లపై గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మంగళవారం ఆలయాల కమిటీ చైర్మన్‌లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 23, 24 తేదిలలో జరుపు బొడ్రాయి 3వ వార్షికోత్సవం పండగను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని సూచించారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కావాల్సిన అన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ, మహంకాళి అమ్మవార్ల ఆలయ కమిటీ చైర్మన్‌లు కే.ఎం.రెడ్డి, పోలగోని వెంకట స్వామి, జితేందర్ నాయక్, దర్గబోయిన శ్రీనివాస్, అలవాల దర్శన్ గౌడ్, నాయకులు నల్లవెల్లి శేఖర్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, కాసుల దానయ్య గౌడ్, నల్లవెల్లి రమేష్, బాలగోని శంకర్ గౌడ్, సింగిరెడ్డి నర్సింహారెడ్డి, సింగారం సహదేవ్, చౌదరిపల్లి నర్సింహా, బాల్‌రెడ్డి, యాదగిరి, పెంటయ్య, శ్రీశైలం, మహేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పెరిగిన కబ్జాదారుల ఆగడాలు

## – ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



బాధితులతో మాట్లాడుతున్న ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 18) : కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో కబ్జాదారుల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, దానికి అధికారులు సహకరించడం విచారకరమని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ అనుబంధ గ్రామం ముత్వెల్లిగూడలోని సర్వే నెంబర్ 83లో బుర్ర అర్చన, మట్ట భిక్షపతి, తదితరులు చెందిన బర్ల దొడ్డి స్థలాలు తమ కొనుగోలు చేశామని మంగళవారం మధ్యాహనం సమయంలో కొంత మంది వ్యక్తులు పోలీసులతో కలసి దొడ్లలో ఉన్న బర్లను వదిలిపెట్టి జేసిబితో స్థలాలు చదును చేస్తుండగా అడ్డుకున్న బాధితులను పోలీసులతో బెదిరింపులకు పాల్పడిన విషయం తెలుసుకున్న ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డితో కలసి బాధితులను పరామర్శించి వారికి అండగా నిలిచారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కబ్జాకోరులు చెలరేగిపోతున్నారని ఆరోపించారు. కబ్జాదారులకు పోలీసులు సహకరించడం ఏమిటని మండిపడ్డారు. పేదలు పోలీసులను సంప్రదించినప్పుడు మాకు సివిల్ విషయాలతో సంబంధం లేదు అని చేప్పే పోలీసులు కబ్జాదారుల విషయంలో మాత్రం ఏలాంటి నిబంధనలు ఉండవని అన్నారు. వందల సంవత్సరాలుగా ఇట్టి స్థలంలో పేదలు బర్లకు దొడ్లు ఏర్పాటు చేసుకొని ఇంటి పన్నులు కడుతున్నప్పటికి దౌర్జన్యంగా కబ్జాలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సాధ్యమైతుందని విమర్శించారు. కబ్జాకోరుల ఆటలు కట్టించే విధంగా, దానికి సహకరిస్తున్న అధికారులపై బాధితులతో కలసి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మట్ట విష్ణుగౌడ్, మాజీ వార్డు సభ్యులు బండిరాల శ్యామ్, మట్ట లలిత, నాయకులు బస్వరాజ్‌గౌడ్, గ్యార రవి, బాధితుల మట్ట శంకరయ్య, బుర్ర రఘుపతి, బుర్ర కిష్టయ్య, అందె చిన్న పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ జాతర

## శుక్రవారంతో ముగియనున్న జాతర ఉత్సవాలు

తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (జూన్ 18)ః మండల పరిధిలోని కోత్లాపూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో భక్తుల రద్దీ కొనసాగు తుంది. గత నెల రోజుల నుంచి జాతర ఉత్స వాలు కొనసాగుతున్నాయి. ప్రతి మంగళ, శుక్రవారా ల్లో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఇందులో భాగంగా అఖరు మంగళవారం తాండూరు ప్రాంతాలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు కర్ణాటక నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివ చ్చారు. డప్పువాయిద్యాలతో మహిళలు బోనంతో ఆలయం చుట్టు ప్రదక్షణలు చేయగా.. మరికొంత మంది భక్తులు వేప చీర బోనంతో ప్రదక్షణలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేధ్యం సమర్పి ంచారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండా లని భక్తులు అమ్మవారికి



కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శేఖర్ గౌడ్, మాజీ చైర్మన్‌సందీప్‌రెడ్డి, నాయకులు సదందీప్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, సాయిలు, గోపాల్, ప్రవీణ్ రెడ్డి, బసిరెడ్డి, నర్సిములు, వసంత్‌నాయక్, మొగులప్ప, బసిరెడ్డి, పూజారి శ్రీనివాస్, సిబ్బంది రవిలు ఉన్నారు.

# నిషేదిత గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకులు, మరో మహిళ అరెస్టు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 18) : జల్సాలకు అలవాటు పడి గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకులను వారికి సరఫరా చేస్తున్న మరో మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జె.రవి తెలిపిన ప్రకారం...ఘట్‌కేసర్ పట్టణంలోని రాఘవేంద్ర హోటల్ ఎదురుగా ఉన్న గల్లీలో గంజాయి అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు అనుమానాస్పద స్థితిలో ఉన్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 500 గ్రాముల లూజ్ డ్రై గంజాయి లభించింది. నిందితులు పట్టణంలోని బాలజీ నగర్‌కు చెందిన సయ్యద్ సమీర్(24), యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, నెమరగోముల గ్రామానికి చెందిన పల్లపు గణేష్(19) లను అదుపులోకి తీసుకొని విచారించగా నగరంలోని దూల్ పేట్ నుండి రాజ్ కుమారి భాయి వద్ద గంజాయిని కొనుగోలు చేసి స్థానికంగా ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. దీంతో నగరంలోని ధూల్‌పేట్ బడా బంగ్లాకు



నిందితులను, నిషిద్ధ వస్తువులను చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు.

చెందిన రాజ్ కుమారి బాయి(48)ను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద ఉన్న 1.6 కేజీల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రూ.77,500 విలువగల నిషిద్ధ వస్తువులను స్వాధీనం చేసుకొని సయ్యద్ సమీర్, పల్లపు గణేష్, రాజ్ కుమారి బాయిలను రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# సమస్యలను పరిష్కరిస్తాం..

## డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



డివిజన్ల లోని జమస్యలను కమిషనర్‌కి వివరిస్తున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 18)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 4,5 డివిజన్లలోడివిజన్లలో పర్యటించిన డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్ గౌడ్. కమిషనర్ తో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజ్ సమస్యలను స్థానికుల ద్వారా అడిగి తెలుసుకుని కమిషనర్ కి వివరించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. త్వరలోనే వార్డుల్లో నెలకొన్న సమస్యలను అదికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసారం మహేష్, బొడిగె కృష్ణ గౌడ్, కోఆప్షన్ మెంబర్ చిలుముల జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టపై గుంతను పుడుస్తాం...

## తహసీల్దార్ తారాసింగ్



అంతారం చెరువు వద్ద ఏర్పడిన గుంతను పరిశీలిస్తున్న తహసీల్దార్ తారాసింగ్

తాండూరు రూరల్ (మేజర్ 18)ః మండల పరిధిలోని అంతారం గ్రామశివారులో ఉన్న పెద్ద చెరువు ఆయకట్ట వద్ద ఏర్పాడిన గుంతను పుడుస్తామని తాండూరు తహసీల్దార్ తారా సింగ్ అన్నారు.మంగళవారం ఆయన చెరువు కట్ట వద్ద భారీ గుంతను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ మాట్లాడుతూ... ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంత ఏర్పాడిందని చెప్పారు. గుంతకు మరమ్మత్తులు చేయాలని ఇరిగేషన్ అధికారులకు లేఖ రాస్తామన్నారు. అనంతరం ఎల్మకన్నె శివారులోని కాగ్నానదిపై నిర్మించిన చెక్ డ్యాంను పరిశీలిం చారు. భారీ వర్షాలు కురిస్తే చెక్ డ్యాం నిండి చుట్టు పక్కల పొలాలు నీట మునుగుతాయని రైతు బసిరెడ్డి ఫిర్యాదు చేశారు. రైతు ఫిర్యాదు మేరకు తహసీ లార్ చెక్ డ్యాంను డ్యాంను పరిశీ లించి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అంతకుముందు ఆరె బాలరాజు, ఇరిగేషన్ ఏఈ సాయిబన్న కూడా అంతారం చెరువు ఆయకట్ట వద్ద గుంతను పరిశీలించారు.

# ఇక నుండి సేవా కార్యక్రమాలు

## బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి



తాండూరు రూరల్ (జూన్ 18)ః తాండూరు నియోజకవర్గంలోని ఇక నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని కాంగ్రెస్ మహి శనేత బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కర్ణాటక రాష్ట్రం మలేజ్కు చెందిన మల్లిఖార్జున స్వామి (అప్పా జీ) జన్మ దినం సందర్భంగా మండల పరిధిలోని కరన్ కోట్,చిట్టిఘనాపూర్ గ్రామం లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికభావన కలిగి ఉండాలన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, హెచ్‌ఎం శ్రీని వాస్, నర్సిరెడ్డి, సినియర్ రిపోర్టర్ రవిశెట్టి, నాయకులు పటేల్ కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బంటు వేణు రాకేష్లు ఉన్నారు.

# పెన్షన్లపై గందరగోళం.!

- ప్రభుత్వ ఆరు గ్యారంటీలు నెరవేర్చకపోతే ఉద్యమమే
- బీజేపీ సీనియర్ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి



కేశంపేట్, మేజర్ న్యూస్ (జూన్ 18) : గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో పెన్షన్ దారులను ఉద్దేశించి అన్నారు. వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది, వితం తు మరియు వికలాంగులకు పెన్షన్ 4000 కు పెంచుతామని చెప్పి ఇప్పుడు పెంచకుండా గత ప్రభుత్వం ఇచ్చిన పింఛనే ఇస్తుందని అన్నారు. ఇచ్చిన హామిని వెంటనే నెరవేర్చాలని పెన్షన్ దారులు కోరుతున్నారు. జూలై నెల నుండి ప్రతి ఒక్క పెన్షన్ నిదారునికి 4000 రూపాయలకు పెంచి మరియు ఒక ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉన్న ఇద్దరికీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి సూచనలు ఇచ్చారు. రైతుబంధు ఎకరాకి రూ,15000 చెల్లిం చాలి అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హా మిలన్నీ నెరవేర్చాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ హామిలు నెరవేర్చే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## బీజేఎంసీలో సమస్యల పరిష్కారానికి చొరవ : కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 18) : వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అప్రమత్తంగా ఉండి పని చేయడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్, పీరంచెరువు, జేఎన్ఎన్‌యూఆర్ఎం లలో డ్రైనేజీ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు తెలియజేయాలని, పరిష్కరిస్తామన్నారు. అసలే వర్షాకాలం కావున మున్సిపల్‌సిబ్బంది సమన్వయంతో పని చేసి సమస్యలను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్ జగన్, డ్రైనేజీ టీం కాళిదాసు, సంతోష్, పోచయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ నాగులమ్మ దేవాలయ 17వ వార్షికోత్సవం



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 18) : మణికొండ మున్సిపల్‌లోని మణికొండ క్వార్టర్స్‌లో ఉండే శ్రీ శ్రీ నాగులమ్మ దేవాలయ 17వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 20వ తేదిన ఉదయం 6గంటల నుండి అభిషేకము, అలంకరణ, తీర్థప్రసాద వితరణ లు ఉంటాయని భక్తులు తప్పక పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరడం జరిగింది.

## మణికొండలో తై బజార్ వేలం

మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 18): మణికొండ మున్సిపల్‌లోని మంగళవారం తై బజార్ వేలం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ తై బజార్ వేలం నిర్వహించగా 16 మంది పాల్గొనడం జరిగిందని దీంట్లో భాగంగా మహమ్మద్ దస్తగిరి అనే వ్యక్తి తై బజార్ వేలం 31,05,000 పలకడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రమేష్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు ఏడిఏగా బాధ్యతలు చేపట్టిన ఆదిలక్ష్మి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 18) : ఆమనగల్లు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుకాబడ్డ వ్యవసాయశాఖ డివిజనల్ కార్యాలయంలో మంగళవారం డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకురాలిగా డి.ఆదిలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. రాజేంద్రనగర్ రైతు శిక్షణా కేంద్రంలో సహాయ వ్యవసాయ సంచాలకురాలిగా పనిచేసిన ఈమె ఆమనగల్లు నూతన ఏడిఏగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మహేశ్వరం సహాయ వ్యవసాయ సంచాలకురాలు సుజాత ఆమనగల్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహించగా ఆదిలక్ష్మి నూతన డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకురాలిగా పూర్తిబాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఏడిఏ ఆదిలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో రైతులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సేవలతో పాటు రైతులకు అందుబాటులో ఉంటూ పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించనున్నట్లు తెలిపారు.

## బస్సుల సంఖ్య తగ్గించడమనేది అవాస్తవం

- బీజేపీ నాయకులు గాలిలో మెడలు కట్టినట్టు మాట్లాడడం మానుకోవాలి
- కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 18) : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గౌరవించి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిందని, ఉచిత బస్సు ప్రయాణంతో బస్సుల సంఖ్య తగ్గిందనడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం చేవెళ్ల బస్టాండ్‌కు వెళ్లి ట్రిపుల రికార్డులను పరిశీలించి ఆర్టీసీ పీఏ శ్రీనివాస్ బస్ ట్రిపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ నాయకులు గాలి మెడలు కట్టినట్లు మాట్లాడడం మానుకోవాలని, వాస్తవం ఏమిటో అవాస్తవం ఏమిటో తెలుసుకుని మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ సర్వీస్‌లో బస్సులు 35 ట్రిప్‌లు తిరిగితే కాంగ్రెస్ హయంలో ప్రస్తుతం 5 ఆదనపు బస్సులు నడపడం జరుగుతుందని తెలిపారు. అవసరమైతే ప్రయాణికుల కోసం ఇంకా ఎక్కువ సర్వీసులు నడపడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలపై గౌరవంతో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో బస్సుల ట్రిప్‌లు తగ్గాయని బీజేపీ నాయకులు అనడం సిగ్గుచేటాన్నారు. లేనిపోని ప్రచారాలు మానుకుని ఏమైన అనుమానాలు ఉంటే చేవెళ్ల బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారుల ముందు బస్సుల ట్రిప్‌లపై చర్చించుకుందామని తెలిపారు. ఆయన వెంట చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బి.సుశాంత్ తదితరులు ఉన్నారు.

## బ్రాహ్మణపల్లి- కుర్మేడ్ రోడ్డుకు బీటీని పునరుద్ధరించాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపిపి, మండల కోఆప్షన్ సభ్యులు, నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 18) : మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి మీదుగా కుర్మేడ్‌కు ఉన్న బిటిరోడ్డు గతకొన్నేండ్ల కాలంగా పట్టించుకునేవారు లేక గోతులమయంగా మారిందని మాడ్గుల మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. గతకొన్నేండ్ల క్రితం నిర్మించిన ఈ బిటిరోడ్డు వర్షాలకు దెబ్బతినడంతో నిత్యం ఈ రహదారిలో కుర్మేడ్ మీదుగా మాల్, ఇబ్రహీంపట్నం, హైద్రాబాద్ తదితర దూరప్రాంతాలకు రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కుర్మేడ్ నుండి బ్రాహ్మణపల్లి వరకు, అదే విధంగా బ్రాహ్మణపల్లి నుండి ఇర్విన్ వరకు బిటి దెబ్బతిని గోతులమయంగా మారిన ఈ రహదారిలో బిటిని పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపిపి దుగ్గింపూడి మల్రె డ్డి, , కాంగ్రెస్ నాయకులు జెల్ల రమేష్‌గౌడ్, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్ తదితరులతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మంగళవారం కలిసి విన్నపించినట్లు మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తమ వినతిపై ఎమ్మెల్యే కసిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినవారిలో కాంగ్రెస్ నాయకులు బొమ్మి నాగయ్య తదితరులు ఉన్నట్లు జోజిరెడ్డి తెలిపారు.

## ఉచిత బస్సు నెపంతో సంఖ్య తగ్గింపు.! : విద్యార్థుల అవస్థలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జూన్ 18) : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం నెపంతో బస్సుల సంఖ్య పూర్తిగా తగ్గిందని, విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బస్సులు నడిపించాలని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తున్నామని చెప్పి.... బస్సుల సంఖ్యను పూర్తిగా తగ్గించిందన్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు సైతం సమయానికి తరగతులకు చేరుకోలేకపోతున్నారన్నారు. గతంతో పోలిస్తే బస్సు సర్వీసుల సంఖ్య తగ్గిందన్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల నుంచి ఉదయం సాయంత్రం సమయానుగుణంగా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్సుల సంఖ్యను పెంచాలని, లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు బండారి చంద్రశేఖర్‌రెడ్డి, మల్గారి మచ్చేందర్‌రెడ్డి, జైసింహా, వడ్డే గణేష్ తదితరులు ఉన్నారు.

## శివారు ప్రాంతాల విలీన ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 18) : శివారు ప్రాంతాల్లో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో వీలీన ప్రతి పాదనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బీజేపీ బడంగ్ పేట్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పెరమోని నరేష్ యాదవ్, ఎండి నయీమ్ అడ్వకేట్, జి గణేష్ గౌడ్ లు డిమాండ్ చేశారు. జిహెచ్‌ఎంసీల విలీనం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మామిడిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు మాసాల నుండి తెలంగాణ ప్రభుత్వం తికమక నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. శివారు ప్రాంతాల మున్సిపాల్టీ, కార్పొరేషన్ల విలీనం చేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అస్తిత్వం లేకుండా ముఖ్యమంత్రి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే కెవిఎల్‌ఆర్, మహేశ్వరం ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వ్యక్తిగత విభేదాల వల్ల ఈ తప్పుడు నిర్ణయానికి కారణమన్నారు. తప్పుడు నిర్ణయాలలో భాగంగా బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం తరలించారన్నారు.శివారు ప్రాంతాలు విలీనం చేయడంతో చెరువులు,కుంటలు కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిహెచ్‌ఎంసి విలీన ప్రక్రియను వెనక్కి తీసుకోవాలని కోరారు.

## నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవికి సత్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 18) : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు రమేష్‌తో కలిసి హైద్రాబాద్‌లోని మల్లు రవి నివాసంలో ఎంపిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన వివరించారు. ఈసందర్భంగా పార్లమెంట్ పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గానికి, ప్రత్యేకంగా ఆమనగల్లు మండలాభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని ఎంపిని కోరినట్లు కేశవులు తెలిపారు.

# గుట్కా నిషేధించినా.. గుట్టుగా దందా!


నిషేధిత గుట్కాలు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 18):ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గుట్కా అమ్మకాలపై నిషేధం విధించినా...కొందరు అక్రమార్కులు నిషేధిత గుట్కా వ్యాపారాన్ని గుట్టుగా సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేస్తున్నా... అమ్మకాలు మాత్రం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. దీంతో ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నామమాత్రపు నిఘాతోనే గుట్కా అమ్మకాలు జోరందుకుంటున్నా యనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరో వైపు నిషేధం ఉందన్న సాకుతో గుట్కాకు అలవాటు పడిన పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన అమాయకుల నుంచి వ్యాపారులు భారీగా దోపిడికి పాల్పడుతున్నారు. పాలకులు జారీ చేస్తున్న ఆదేశాలు వ్యాపారుల అక్రమాల నేర్పుతో నీరుగారిపోతుంది. దోచుకోవడం పరమావధిగా కొందరు వ్యాపారులు గుట్కా ప్రియులకు టోకరా వేస్తున్నారు. గుట్కా దందా కొడంగల్ పట్టణంతో పాటు కోస్గి, మద్దూర్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ మండలాల్లోని గ్రామాల్లో మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. ఈ దందాలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా దందా చేస్తున్న ముఠా సభ్యులు ప్రభుత్వం నిషేధం విధించినా అంత సులువుగా వదిలిపెట్టేలా కనిపించడం లేదు. గుట్కా రవాణా పట్టణాలతో పాటు మారుమూల ప్రాంతాలకు చేరుకుంది.

**పట్టుబడిన వదలకుండా...**

కొడంగల్ నియోజకవర్గంలో పలు వ్యాపారులు ఆయా సందర్భాల్లో పోలీసులకు పట్టుబడినప్పటికీ అక్రమ దందాను వదలడం లేదు. దందాలో లాభాలు అధికంగా ఉండటంతో పలువురు వ్యాపారులు గుట్కా విక్రయాలను యథేచ్ఛగా జరుపుతున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. పలు సందర్భాల్లో పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేసినప్పటికీ తిరిగి ఇదే వ్యాపారాన్ని నిర్వహించడం విశేషం.

**నేతల అండదండలతోనే...**

గుట్కా వ్యాపారం అంతా అధికారులు, ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే జరుగుతుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కొంత మంది వ్యాపారులకు ముందుగానే సమాచారం ఇవ్వడం, ప్రజాప్రతినిధులు కలగజేసుకోవడంతో అక్రమ దందా జోరుగా కొనసాగుతుందనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుట్కా అమ్మకాలపై నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు.

**పొరుగు ప్రాంతాల నుంచి దిగుమతి**

కర్నాటక రాష్ట్రం చించోలి, సేడం, ముధేల్, బీదర్‌తో పాటు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి గుట్కా ప్యాకెట్‌లను హోల్‌సెల్ వ్యాపారులు గుట్టు చప్పుడు కాకుండా పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లను పట్టణాల్లోని రహస్య ప్రాంతాల్లో గోదాంలు ఏర్పాటు చేసుకొని నిల్వ చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**గుట్కాకు బానిస అవుతున్న యువత**
**అధికారుల నామమాత్రపు తనిఖీలతో యథేచ్ఛగా దందా**
**ఎస్బీ.గుల్షన్, ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు**



యువత గుట్కాకు బానిసై పోతున్నారు. ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు నోట్లో గుట్కా, పాన్ మసాల లేకుండా ఉండలేకపోతున్నారు. ప్రభుత్వం నిషేధం విధించడంతో హోల్ సెల్ వ్యాపారులు గుట్కా ప్యాకెట్ల ధరలను పెంచడంతో రూ.10 గుట్కాను రూ.20 చొప్పున దుకాణాలు, పాన్ డబ్బాల్లో గుట్టుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చాలా మంది గుట్కా తినడంతో నోటి క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రభుత్వం నిషేధం విధించినా ఈ దందా అధికారులు, అధికార పార్టీ నేతల అండదండలతో యథేచ్ఛగా కొనసాగుతోంది. అధికారులు నామమాత్రపు తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకోవడంతో గుట్కా దందా మూడు పువ్వులు...ఆరు కాయలుగా వ్యాపారులు సొమ్ము చేసుకుంటు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుట్టు చప్పుడుగా కొనసాగుతున్న ఈ దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

- ఈ నెల 20 న, నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు
- పిల్లల ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: టి.రఘు నాథ స్వామి

**చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులి పురుగులు. ఇవి పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను గ్రహించి వారిని శక్తిహీనులుగా మారుస్తాయి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జూన్ 18): చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులి పురుగులు. ఇవి పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను గ్రహించి వారిని శక్తిహీనులుగా మారుస్తాయి. దీంతో పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, శక్తిహీనత వంటి సమస్యలు వస్తాయి. 1-19 వయస్సు ఉన్న పిల్లలు కొందరు పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే ఇంకొందరు నులి పురుగుల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు. చిన్న వయస్సులోనే పిల్లల్లో నులి పురుగులను నివారిస్తే వ్యాధి నిరోధకత పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయవచ్చు. ఈ నేపథ్యంలో జాతీయ ఆరోగ్య సంస్థ చిన్నారుల్లో ఆరోగ్యకరమైన లక్షణాలను పెంపొందించేందుకు నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నది.

**జాగ్రత్తలు తప్పనిసరిః** కొన్ని జాగ్రత్తలు పాటిస్తే నులి పురుగుల వ్యాప్తిని నియంత్రించడం సాధ్యమేనంటున్నారు వైద్యులు. చిన్న పిల్లలు ఎప్పటికప్పుడు గోళ్లను కత్తిరించుకోవడం, శుభ్రమైన నీటిని తాగడం, ఆడుకునేటప్పుడు చెప్పులు ధరించడం, ఆహారం తీసుకునే ముందు, మల విసర్జన అనంతరం చేతులు, కాళ్లు సబ్బుతో కడుక్కోవడం, మంచి ఆహారం తీసుకోవడం, పండ్లు, ఆహార పదార్థాలపై మూతలు ఉంచడం వంటి జాగ్రత్తలు పాటిస్తే నులి పురుగుల వ్యాప్తిని నియంత్రించవచ్చు. ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు అందించడం ద్వారా కూడా వీటిని నియంత్రించవచ్చు. ఈ మాత్రలతో నులి పురుగులతో పాటు ఏలిక పాములు, కొంకి పురుగులను సైతం నిర్మూలించవచ్చు.

**మాత్రల పంపిణీ ఇలా..** నులి పురుగుల నివారణ మాత్రలను పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పిల్లలకు పంపిణీ చేస్తారు. ఐదేండ్ల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో, 6 నుంచి 19 ఏండ్లలోపు వారికి పాఠశాలలు, కళాశాలల్లో అందజేస్తారు. రెండేళ్ల లోపు చిన్నారులకు సగం మాత్ర (200 ఎంజీ) నీటిలో కలిపి తాగించాలి. 2 నుంచి 19 ఏండ్ల లోపు పిల్లలకు ఒక మాత్ర (400 ఎంజీ) వేయించాలి. ఏడాది లోపు పిల్లలు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ మాత్రలు వేసుకోవద్దు.మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని 793 అంగన్‌వాడీ కేంద్రాలు, 1757 పాఠశాలలు, 152 కళాశాలలు ఉన్నాయి. మొత్తం 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలు 8,70,650 మంది ఉన్నారు. అందులో బాలికలు




4,23,792 మంది, బాలురు 4,46,858 మంది ఉన్నారు. అందులో ప్రతి విద్యార్థితో పాటు బయట ఉన్న పిల్లలకు సైతం ఈనెల 20 న తప్పనిసరిగా మాత్ర అందించి వేసుకునేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచిస్తున్నారు. తద్వారా పిల్లల్లో చురుకుదనం పెరుగుతుందని ఎంతో ఉత్సాహంగా ఉంటారని పేర్కొంటున్నారు. అనివార్య కారణాల వలన మాత్రలు తీసుకోలేని వారికి తిరిగి ఈనెల 27న, అందించాలని అధికారులు సూచిస్తున్నారు.

**పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి**

నులి పురుగులను పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే పిల్లల ఆరోగ్యం బాగుంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లలు ప్రతిరోజూ స్నానం చేయాలి. ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. మల విసర్జనకు మరుగుదొడ్డిని మాత్రమే ఉపయోగించాలి. పరిశుభ్రమైన ఆహారాన్ని, స్వచ్ఛమైన నీటిని మాత్రమే తీసుకోవాలి. వంటలో తాజా కూరగాయలను మాత్రమే వాడాలి.

**మాత్రల పంపిణీ కి ఏర్పాట్లు చేశాంః**



ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశాం. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో 1-19 ఏండ్ల లోపు పిల్లలు 8,70,650 మంది ఉన్నారు. వీరందరికీ ఈ నెల 20 నాడు మాత్రలు వేస్తారని, అందని వారికి ఈ నెల 27న, మాత్రలను వైద్యులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీల్లో పంపిణీ చేస్తారు. విద్యార్థులు తప్పనిసరిగా ఈ మాత్రలను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలి. భోజనం తరువాత వీటిని వేసుకోవాలి. మాత్రలు వేసుకున్న వారికి ఏదైనా సమస్య ఉంటే వెంటనే ప్రభుత్వ దవాఖానలోని వైద్యులను సంప్రదించాలి.

**డాక్టరు: టి.రఘునాథ స్వామి,మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ : టి.రఘు నాథ స్వామి**

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్,భీమా చెక్కు అందజేత

- శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, పరిగి బ్రాంచ్ ద్వారా భాధితురాలికీ భీమా చెక్కు అందజేత
- శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్,హైదరాబాద్ జోన్ డిజీఎం నరేందర్



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 18): ప్రతి వ్యక్తి జీవిత భీమా పాలసీ చేసుకుంటే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ కొండంత అండాగా నిలుస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, హైదరాబాద్ జోన్ డిజీఎం నరేందర్ అన్నారు. మంగళవారం దోమ మండల కేంద్రనీకి అనుసంధానమైన ఉదాన్ రావు పల్లి గ్రామానికి చెందిన శ్రీ జంగం పాపయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఇతనికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిగి బ్రాంచ్ లో ఇన్సూరెన్స్ పాలసీ ఉన్నందున నామిని అయిన భార్య శ్రీజంగం భాగ్యమ్మకు 3,00,000 రూపాయల బీమా చెక్కును డీజీఎం నరేందర్ అందజెశారు. ఈ పాలసీని ప్రీమియం 30,000 రూపాయలతో తీసుకోవడం జరిగిందన్నారు. పాలసీ తీసుకున్న రెండు సంవత్సరాలలోపు ఈ మరణం జరిగిందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీనివాస్,బ్రాంచ్ మేనేజర్ యం.సురేష్, డివో జంగయ్య, నారాయణ,ఏజెంట్ బాలమణి, భాగ్యలక్ష్మి,బిడిఎం ఆంజనేయులు, బ్రాంచ్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటి నెంబర్లు ఇవ్వడంలో జాప్యం తగదు


సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 18): వికారాబాద్ మున్సిపల్ పరిధిలో కొత్తగా నిర్మించే ఇండ్లకు ఇంటి నెంబర్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇవ్వాల్సిందేనని, అలా కాకుండా ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని వికారాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ రెవెన్యూ విభాగంతో ఛైర్ పర్సన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మ్లాడుతూ... మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వా నిబంధనల ప్రకారం సేవలు అందించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. వికారాబాద్ పట్టణంలో కొత్తగా నిర్మించిన ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించడంలో రెవెన్యూ సిబ్బంది అవకత అవకలకు పాల్పడుతున్నారని ఛైర్ పర్సన్ దృష్టికి రావడంతో ఇలాంటివి ఇకపై పునరావృతం కాకూడదని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ నిబంధన ప్రకారం మున్సిపల్ కు మరింత ఆదాయం వచ్చేలా రెవెన్యూ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఆర్వో కృపాకర్, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ సేవలు సద్వినియోగం చూసుకోవాలి

**హైదరాబాద్ జోన్ డీజీఎం నరేందర్**


చెక్కు అందిస్తున్న బ్యాంకు సిబ్బంది

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 18)శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జోన్ డీజీఎం నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఉమ్మడి గ్రామా పంచాయితీ పరిధిలోని పటేల్ చెరువు తండా గ్రామపంచాయతీ కి చెందిన వడత్య బామిని బాయి ఇటీవల గుండె పోటు తో మృతి చెందడము జరిగినది. ఈమెకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిగి బ్రాంచ్ లో ఇన్సూరెన్స్ పాలసీ వున్నది కావున ఈమెకు 6,03,000 రూపాయల బీమా చెక్కును డిజిఎం నరేందర్ నామిని అయినటువంటి సక్రియకనాయక్‌కి చెక్ అందచేశారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం నరేందర్, ఆర్ఎం శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ సురేష్, డిఓ లక్ష్మయ్య గౌడ్, ఎండి గాఫుర్, స్థానిక నాయకులు తులిసి రామ్ నాయక్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అనంతయ్య, ఎస్ మనోహర్, బిడియం గోవిందు, స్థానిక గ్రామ ప్రజలు, బ్రాంచ్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ధనార్జనే ధ్యేయంగా 'మెడికల్ షాపులు'

● కనిపించని డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ తనిఖీలు



మెడికల్ షాప్ (ఫైల్ ఫోటో)

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 18)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలో ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాప్‌ల వ్యాపారం కొనసాగుతుంది. మెడికల్ షాప్‌నిర్వహకులు ఒకటికి రెడ్డింతల రేట్లకు మందులను అమ్ముతూ ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. మందులపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో మెడికల్ షాప్ నిర్వహకులు ఎంత చెబితే అంత ఇచ్చి మందులను కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో మెడికల్ షాప్ నిర్వహకులను కట్టడి చేసే అధికారులు నిద్రమత్తులో ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా రోగం నయం కావడానికి వైద్యుడు రాసిచ్చిన ప్రిస్కిప్షన్ పట్టుకెళితే అందులో ఏముందో చదవడానికి కూడా రాని భాషలో రాస్తున్నారు. కొందరికి మొదటి అక్షరం తప్ప దాంట్లో ఇంకేమీ అర్థం కాదు. దీంతో బ్రాండెడ్ పేరిట నాసిరకం మందులను రోగులకు అంటగడుతూ అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ప్రస్తుతం ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. బీఫార్మసీ, డీఫార్మసీ ఉత్తీర్ణులైన వారే మెడికల్ షాపులను పెట్టాల్సి ఉన్నా.. వికారాబాద్‌లో మాత్రం మెజారిటీ మెడికల్ షాపులు ఇందుకు విరుద్ధంగా నడుస్తున్నాన్నట్లు తెలుస్తున్నాయి. అనుమతులు ఒకరి పేరుపై తీసుకుని మరొకరు మెడికల్ షాపును నిర్వహిస్తున్నారు. ఏడాదికి ఇంత అని నిర్వాహకులు ఫార్మసీ సర్టిఫికెట్ ఇచ్చిన వ్యక్తికి ముట్టచెబుతున్నారు. అనర్హులు మెడికల్ షాపులను నిర్వహిస్తుండడంతో ఒక మందుకు బదులు మరో మందు ఇస్తూ రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. వైద్యుడి ప్రిస్కిప్షన్ లేకుండా మందులు ఇవ్వొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా మెడికల్ షాపులు బేఖాతరు చేస్తున్నాయి.

**డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ తనిఖీలు ఏవి..?**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో పదుల సంఖ్యలో మెడికల్ షాప్‌లు ఉన్నాయి. అందులో మెజార్టీ మెడికల్‌షాప్‌లు ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ తనిఖీలు మాత్రం ఎక్కడ కనిపించకపోవడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న మెడికల్ షాప్‌ల నిర్వహకులపై చర్యలు తీసుకోవాల్సిన డ్రగ్ ఇన్స్‌స్పెకర్ మౌనం వహించడంలో అంతర్యమేమిటని పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు కొనసాగిస్తున్న నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పత్తి సాగులో అధిక సాంద్రతపై రైతులకు అవగాహన కల్పించాలి

**తాండూరు వ్యవసాయ సంచాలకులు రుద్రమూర్తి,డాట్ సెంటర్ శాస్త్రవేత్త లక్ష్మణ్**



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 18)ః మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు డివిజన్ లోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతు వేదిక యాలాల నందు అధిక సాంద్రత పత్తి సాగు పైన అవగాహన నిర్వహించారు. తాండూరు వ్యవసాయ సంచాలకులు రుద్రమూర్తి,డాట్ సెంటర్ సైంటిస్ట్ లక్ష్మణ్ మండల స్థాయి వ్యవసాయ అధికారులు డివిజన్ లోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతు వేదికలో అధిక సాంద్రత పత్తిసాగు పైన అవగాహన సమావేశం నిర్వహించారు. తాండూరు నియోజకవర్గంలో తేలికపాటి భూములు పత్తి సాగుకు అనువైన భూములు రైతులను గుర్తించి అధిక దిగుబడి పొందే విధంగా రైతులకు వికారాబాద్ జిల్లాకు కేటాయించిన రాసి కంపెనీ వారి స్విఫ్ట్ అనే రకం ఎకరాకు ఐదు ప్యాకెట్లు చొప్పున ముందుగా కొనుగోలు చేసి 90/ 30 సెంటీమీటర్ల అనగా మొక్కకు మొక్కకు మధ్య దూరము 30 సెంటీమీటర్లు సాలకు సాలుకు 90 సెంటీమీటర్లు విత్తనాలు పెట్టుకుంటే మొక్కలకు పత్తి మొక్కల సంఖ్య సుమారుగా 25,690 ఎకరాకు వచ్చే విధంగా విత్తుకోవాలి తద్వారా ఎకరాకు సుమారుగా 14 దిగుబడిని రైతులు పొందవచ్చు పంట కాలంలో 45 రోజుల 45 రోజుల వయసులో పెరుగుదల నియంత్రించే మెఫీ కోర్టు క్లోరైడ్ అనే మందును లీటర్ నీటికి చొప్పున,65 రోజుల వయసులో ఒక లీటర్ అన్నిటికి 1.2 ఝుజూ చొప్పున పిచికారి చేసి ఏకకాలంలో పంట కోతకు వచ్చే విధంగా చూసుకోవాలని చూచించారు. ఇందుకోసం అధిక సాంద్రతలో పత్తి సాగు చేయ వలసిన వారు ముందుగా ఎకరాకు ఐదు ప్యాకెట్లు చొప్పున పైన తెలిపిన విధంగా విత్తనాలు విత్తుకున్నట్లయితే జాతీయ హారభద్రత పథకం కింద ఎకరాకు రూ.4320 మూడు నెలల తర్వాత రైతు ఖాతాలో జమ చేయబడును. సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ తేలికపాటి భూములు ఉన్న రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వర్ష కాలంలో పంటలు నమోదు వివరాలను శాఖ ప్రకారం ప్రభుత్వం సబ్సిడీ పథకాలపైన వివరించారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల వ్యవసాయ అధికారి యాద గిరి, తాండూర్ మండల్ వ్యవసాయ అధికారిని రజిత పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

**● నిందితుల వద్ద నుంచి 3.5 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం ● గంజాయి సేవించిన వారిపై, అమ్మిన వారిపై ఎన్డీపీఎస్ యాక్ట్ ● సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం : ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత**



గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 18) :గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసిన సంఘటన మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట మండలంలోని దేవరయాంజాల్ గ్రామంలో ఒరిస్సాకు చెందిన శంకర్ బాగ్ (28), సిబాకిల(24) అనే ఇద్దరు వ్యక్తులు మేడ్చల్ పారిశ్రామికవాడ, దేవరయాంజాల్, మేడ్చల్‌లోని ఇంజనీరింగ్ కళాశాలల సమీపంలో గంజాయి అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ ఆదేశాల మేరకు పై ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 3.5 కిలోల ఎండు గంజాయి, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పై ఇద్దరిని అరెస్ట్ చేసిన వారిలో డిపిఇఓ ఫయాజుద్దీన్, ఏఇఎస్ మదనయ్య ఆధ్వర్యంలో గంజాయి నిందితులను పట్టుకున్నామని సీఐ పేర్కొన్నారు. ఎన్డీపీఎస్ యాక్ట్ ప్రకారం గంజాయి సేవించిన, అమ్మినా నేరమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవించిన, అమ్ముతున్న వారి వివరాలు తెలిస్తే 8712658740, 9182019684, 7093755115 అనే నెంబర్లలో సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత తెలిపారు.

## కాంగ్రెస్ ఎంపీ మల్లు రవికి శుభాకాంక్షలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 18)ః నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డా. మల్లు రవికు శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు అభినందిస్తు శుభాకాంక్షలను తెలిపారు. మంగళవారం హైదరాబాద్లోని ఎంపీ మల్లు రవి నివాసానికి శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు అపలాఖాన్, మహ్మద్ షబియుద్దీన్, డేవిడ్, ఇమ్రాన్ తదితర నాయకులు, కార్యాకర్తలు వెళ్లారు. వారు ఎంపీ మల్లు రవిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాల నిచ్చి ఘనంగా సన్మానిస్తు హృదయపూర్వక శుభాకాంక్షలను తెలిపారు.

## కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసిన వీఆర్‌ఎల సంఘం ప్రతినిధులు



కొత్త కలెక్టర్‌కు పుస్తకాలు అందజేస్తున్న వీఆర్‌ఎలు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్18)ఃవికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్‌ను మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో జిల్లా వీఆర్‌ఎల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు,పెన్సిల్లు అందజేశారు.ఈ సందర్భంగా వీఆర్‌ఎలు మిగిలిపోయిన వీఆర్‌ఏ సమస్యలను పై కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు వివరించారు.స్పందించిన కలెక్టర్ పత్రీక్ జైన్ ఏ సమస్యలు ఉన్నా సీసీఎల్‌ఏ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తెలంగాణ వీఆర్‌ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కావాలి సత్యనారాయణ,వికారాబాద్ జిల్లా వీఆర్‌ఏ హక్కుల సాధన సమితి యూనియన్ నాయకులు కావలి శివకుమార్, సరోజ,జనార్దన్,యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కుమ్మరి స్వామి అన్న సైన్యం ఆధ్వర్యంలో**

## ఉచిత రక్తదాన శిబిరం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్వామి అన్న సైనికులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 18)

కుమ్మరి స్వామి అన్న సైన్యం ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చంద్రలింగం, మండల నాయకులు తమ్మలి రాంచంద్రయ్య తెలిపారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గురువారం పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కుమ్మరి స్వామి అన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పివిఆర్ ఫంక్షన్ హాల్లో రక్తదార శిబిర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కుమ్మరి స్వామి అన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వినోద్, మురళి, కృష్ణయ్య, సత్తయ్య, భీమయ్య, శ్రీనివాసులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.